# చెడు వ్యసనాలకు దూరంగా జీసెస్ మార్గంలో నడవాలి

**వాలసిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం వాలసి గ్రామపంచాయతీ పరిధిలోని వాలసి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, క్షమాగుణాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. యేసుక్రీస్తు బోధించిన మార్గం మానవాళికి శాంతి, సోదరభావాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. యువతకు దిశానిర్దేశం పాస్టర్లు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ జీసెస్ మార్గంలో నడుస్తున్న తీరును ఆయన కొనియాడారు. సమాజంలో ఐక్యత, శాంతి, సోదరభావం పెంపొందించడంలో క్రిస్మస్ వంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, త్యాగ భావాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. కేక్ కట్, క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్లు, పార్టీ నాయకులు ఎమ్మెల్యేను దుస్సాలువతో సన్మానించారు. వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో, ఆనందోత్సాహాలతో కొనసాగాయి. పలువురు నాయకుల పాల్గొనడం ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పాగి అప్పారావు, వాలసి గ్రామపంచాయతీ సర్పంచ్ సెంబి సన్యాసిరావు, అనంతగిరి మండలం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దూరు గంగన్న దొర, గుమ్మ గ్రామ పంచాయతీ సూపర్ సర్పంచ్ గంగరాజు, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల మధు సుదన్, మండల కార్యవర్గ సభ్యులు బీమాల రాజ్ కుమార్, కొర్ర లక్ష్మణ్ రావు, గ్రామ కమిటీ సభ్యులు రవి కుమార్, ఉపాధ్యక్షుడు దుక్కు, సెంబి సుందర్ రావు, మామిడి అప్పలకొండతో పాటు పాస్టర్లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సంఘ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సుకు కేయూ పరిశోధక విద్యార్థి అంకిళ్ళ శంకర్ ఎంపిక



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** భువనేశ్వర్ (ఒడిశా)లోని కలింగ విశ్వవిద్యాలయంలో ఆల్ ఇండియా పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 62వ అంతర్జాతీయ సదస్సులో ప్రసంగించేందుకు హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన కాకతీయ యూనివర్సిటీ (కేయూ) పరిశోధక విద్యార్థి అంకిళ్ళ శంకర్ ఎంపికయ్యారు. ఈ అంతర్జాతీయ సదస్సులో ఆయన సోషలమూవ్మెంట్స్ ఇనిండియా ఏ రివ్యూ అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పిస్తూ ప్రసంగించనున్నారు. ఈ సదస్సు ఈ నెల 27, 28 తేదీల్లో భువనేశ్వర్ (ఒడిశా)లోని కలింగ విశ్వవిద్యాలయంలో జరగనుంది. అంకిళ్ళ శంకర్ గతంలో కూడా పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని వివిధ సామాజిక, రాజకీయ అంశాలపై పరిశోధనా పత్రాలు సమర్పించి ప్రసంగించిన అనుభవం కలిగి ఉన్నారు. ప్రస్తుతం ఆయన కాకతీయ యూనివర్సిటీలో రిటైర్డ్ ప్రొఫెసర్ డా. దినేష్ కుమార్ గారి పర్యవేక్షణలో రాజకీయ శాస్త్ర విభాగంలో పరిశోధన కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి సదస్సులో పాల్గొనే అవకాశాన్ని సాధించిన అంకిళ్ళ శంకర్‌ను రాజకీయ శాస్త్ర అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# కమలాపూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పేద వృద్ధులు, వితంతువులకు చీరల పంపిణీ**



**సామాన్యుడి అస్రం కమలాపూర్:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పుల్లూరి నర్సయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద వృద్ధులు మరియు వితంతువులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంది. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తోటం ఝాన్సీ రవీందర్, ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చర్చి ప్రెసిడెంట్ పుల్ల నవీన్, సెక్రటరీ మట్ల సందీప్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా కొనసాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, పీఎన్ మూర్తి ,నేతృత్వంలో పుల్లూరి నర్సయ్య చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ పేదల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని ప్రశంసించారు. క్రిస్మస్ వంటి పవిత్ర పండుగ సందర్భంగా పేదలు, వృద్ధులు, వితంతువులకు అవసరమైన వస్తువులు అందించడం మానవత్వానికి నిదర్శనమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాలకు చేయూతనివ్వడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు శ్రీనివాస్, ఐలయ్య, రమేష్, తిరుపతి, చర్చి కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో లబ్ధిదారులు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొట్టగుళ్ళి చిట్టి నాయుడు వర్ధంతి

**: సేవల స్మరణలో ఘన నివాళులు**
**గిరిజన హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేసిన నాయకుడికి అభిమానుల శ్రద్ధాంజలి**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** మాజీ శాసనసభ్యులు కొట్టగుళ్ళి చిట్టి నాయుడు వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిట్టి నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం, పేదలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల ద్వారానే మహానాయకుడికి నిజమైన నివాళి అర్పించవచ్చని నేతలు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆదివాసి జాతి శ్రేయస్సే లక్ష్యంగా రాజకీయ జీవితం చిట్టి నాయుడు శాసనసభ్యుడిగా ఉన్న కాలంలో ఆదివాసి జాతి అభ్యున్నతికి చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. గిరిజనుల హక్కులు, భూములు, జీవనోపాధి సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిందన్నారు. గిరిజనుల శ్రేయస్సు కోసం కుటుంబ సభ్యులతో కూడా విభేదించిన సందర్భాలు ఉన్నాయని, ప్రజల సమస్యలే తన జీవిత లక్ష్యంగా ఆయన ముందుకు సాగారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, కులం మతంవర్గం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే దృక్పథంతో పనిచేశారని పేర్కొన్నారు. నాయకత్వానికి నిలువెత్తు ఉదాహరణ తన పదవిని ప్రజాసేవకు అంకితం చేసిన చిట్టి నాయుడు, ఆదివాసి సమాజానికి ఒక మార్గదర్శిగా నిలిచారని నాయకులు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని, గిరిజన హక్కుల సాధనలో ఆయన చూపిన బాటలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా చిట్టి నాయుడు చేసిన త్యాగాలు, సేవలు మరోసారి గుర్తుకు వచ్చాయని, ఆయన స్మృతి ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# మిగిలిన ఆహారం వృధా చేయకుండా నిరుపేద కుటుంబాలకు అందజేత



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగాం అమ్మ ఫౌండేషన్ జనగామ పట్టణానికి చెందిన బండి కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు బండి శరత్ దీపిక గౌడ్ నిర్వహించిన పుట్టినరోజు వేడుకలలో మిగిలిన మంచి ఆహారాన్ని వృధా చేయకుండా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రీన్ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు అందజేసి మనవత్వాన్ని చాటుకున్నారు ఈ సేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన జనగామ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, మద్దెల కార్తీక్, ఎండి అఫ్రోజ్, ఎండి యాకూబ్, ముందుండి నడిపించిన అమ్మ ఫౌండేషన్ టీమ్ ని అభినందించిన జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలు సందర్భంగా మరియు సందర్భం ఏదైనా కానీ మిగిలిన ఆహారాన్ని కూడా వృధా చేయకుండా మంచి ఆహారాన్ని నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అందించి మానవత్వాన్ని చాటుకోవాలని ఆహారాన్ని ఎక్కడ వృధా చేయవద్దని మీ గ్రామస్థాయి పట్టణ స్థాయిలో ప్రజలు యువత ఏకతాటిపై సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములై నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు

## జనగామ జిల్లా కు నూతనంగా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్ గ తాళ్ల భానుచందర్



**సామాన్యుడి అస్త్రం జనగామ** ఈటీవాలా తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ల నియామకం లో జనగాం జిల్లాకు నూతనంగా 42 మంది ల్యాబ్ టెక్నీషియన్ గా ఎంపిక కావడం జరిగినది జనగామ జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో జి జి హెచ్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో గత 18 సంవత్సరాలుగా ల్యాబ్ టెక్నీషియన్ గా 104 విభాగంలో పనిచేస్తున్నటువంటి తాళ్ల భానుచందర్ కు అదే జనగామ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్ గా నియమితుడయ్యాడు జనగామ జిల్లా నుండి నూతనంగా ల్యాబ్ టెక్నీషియన్లుగా కొంతమంది మెడికల్ కాలేజీలో మరియు పీహెచ్సీలలో నియమితులయ్యారు వారు కసాపుర రాజేష్ బి కుమారస్వామి ఉదయ్ విశ్వనాథ్ సంపత్ వేణు వెంకట్ నీలికాంత్ వనిత మరియు ఇతర జిల్లాల నుండి మరికొంతమంది జనగామకు నియమితులయ్యారు దీని ద్వారా జనగామకు మరింత వైద్య సేవలు అందించుటకు జనగామ జిల్లా కు ఎంపికైన వారు ల్యాబ్ టెక్నీషియాండ్లు గ రానున్నారు

## ఏన్కూర్ లో బైబిల్ మిషన్ మందిరములో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సామాన్యుడు అస్త్రం ఖమ్మం :** స్థానిక పిహెచ్ పరిధిలోని బైబిల్ మిషన్ మందిరములో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పండుగలో దేవుని సేవకులు రెవ.కె. అద్భుత కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననము మానవాళికి దేవుడిచ్చిన బహుమానము క్రైస్తవులైనటువంటి వారు లోకమునకు దేవుని ప్రేమను పంచుతూ ఏసుక్రీస్తు ప్రభువారు చెప్పిన మార్గాన్ని ప్రజలకు ప్రకటించాలి అని తెలియపరిచారు. ఈ పండుగకు వివిధ గ్రామాల నుండి విశ్వాసులు ఏకీభవించి దేశ క్షేమం కొరకు ప్రార్ధనలు చేశారు వచ్చిన వారందరికీ క్రిస్మస్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సేవకురాలు స్వప్న అనురాగ్, రూపస్ సత్యదాసు దానియేలు కొర్నేలి అజయ్ తదితరులు పాల్గొన్నారు

## కొత్త మేడేపల్లి ని సందర్శించిన వైరా నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మంజుల



**సామాన్యుడి అస్త్రంఖమ్మం :** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ ఏనుకూరు మండలంలోని కొత్త మేడిపల్లి గ్రామాన్ని సందర్శించిన బి ఆర్ఎస్ పార్టీ నాయకురాలు భానోత్ మంజుల మదన్ లాల్ ఈరోజు ఆ గ్రామాన్ని సందర్శించడం జరిగింది ఆ గ్రామంలో అనేకమైన సమస్యలు ఉండటం వలన ఆ గ్రామస్తులు మంజులకు వివరించడం జరిగింది అది తెలుసుకున్న మంజుల మదన్ లాల్ త్వరలోనే సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తానని వారికి మాట ఇవ్వడం జరిగింది గ్రామస్తులు రోడ్డు సదుపాయం లేదని వివరించగా దాన్ని కూడా త్వరలోనే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులు రోడ్డు సదుపాయం లేదని వివరించగా దాన్ని కూడా త్వరలోనే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంజుల మదనలాల్ వారికి మాట ఇవ్వడం జరిగింది

## జనగామ జిల్లా వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన క్రైస్తవులు హనుమకొండ రోడ్డులోని నూతనంగా నిర్మించిన మిలీనియం చర్చిలో ఏసుక్రీస్తు ప్రార్థనలు చేస్తూ ఘనంగా నిర్వహించారు నూతనంగా నిర్మించిన ఈ చర్చిలో ప్రజలు ఎక్కువగా వచ్చి ప్రార్థనలు చేసి ఆనందంగా ఉండాలని పాస్టర్లు మరియు కమిటీ సభ్యులు ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్ కే.మేజేష్ కుమార్, కే.జయశీల పాల్గొని ప్రార్థనలు చేశారు కమిటీ సభ్యులుగా తాళ్లపల్లి ఎల్లేష్ మల్లేష్, రామగల శీను, బెజ్జం రాజేందర్, చదువుల చేతురు, కాలేపాక కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# అటల్ ఆశయాలే దేశానికి దిక్సూచి

**వాజ్పేయి జయంతిని ఘనంగా నిర్వహించిన బీజేపీ**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** కమలాపూర్: భారత రాజకీయాల్లో సుపరిపాలనకు చిరునామాగా నిలిచిన భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతిని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు ఘన నివాళులు అర్పించారు. సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సభలో కమలాపూర్ మేజర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడారు. అటల్ బిహారీ వాజ్పేయి దేశానికి అంకితభావంతో సేవ చేసిన మహనీయుడని, రాజకీయాల్లో విలువలు, నైతికతకు ప్రతీకగా నిలిచిన నాయకుడని పేర్కొన్నారు. కవిగా, దార్శనికుడిగా, పరిపాలనా నిపుణుడిగా ఆయన భారత చరిత్రలో చెరగని ముద్ర వేశారని అన్నారు. పోఖ్రాన్ అణు పరీక్షలతో దేశ భద్రతకు మరింత బలమిచ్చిన వాజ్పేయి, కార్గిల్ యుద్ధ సమయంలో చూపిన ధైర్యవంతమైన నాయకత్వంతో దేశాన్ని విజయపథంలో నడిపించారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా స్వావలంబన దిశగా దేశాన్ని నడిపించిన దూరదృష్టి గల నాయకుడు అటల్ బిహారీ వాజ్పేయి అని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో 100వ శత జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, జిల్లా ఓబీసీ నాయకులు కనుకుంట్ల అరవింద్, రామ్ శెట్టి రాజయ్య, తుమ్మ రాజేష్, కొండమీది రవి, మౌటం అశోక్, జంగిలి అశోక్, మౌటం శ్రీనివాస్, చంద్రసింగ్, మాటం రమేష్, పచ్చిమట్ల కుమార్, రాజేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నరు



## గొర్రెలకు మేకలకు నట్టల మందు పంపిని



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకం దారులు తమ జీవాలకు నట్టల నివారణ మందును తప్పకుండా వేయించాలని గ్రామ సర్పంచ్ కరుణాకర్ అన్నారు. గురువారం పశువైద్య, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా, ముందే పశు వైద్యాధికారుల సలహాలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాచకొండ నర్సింలు వార్డ్ సభ్యులు వెటర్నరీ డాక్టర్ వినయ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## హుకుంపేటలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**బేతేస్తా ప్రార్థన మందిరంలో ప్రార్థనలతో ఉత్సవ వాతావరణం**

**ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ వెంకట పూర్ణిమ**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** హుకుంపేట మండల కేంద్రంలో క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బేతేస్తా ప్రార్థన మందిరంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ సాల్మాన్ రాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలతో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హుకుంపేట సర్పంచ్ పూర్ణిమ హాజరై క్రిస్టమస్ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, దేవుని సేవకులు మరియు చర్చ్ సంఘ సభ్యులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ పూర్ణిమ మాట్లాడుతూ యేసు ప్రభువు దయ, కృప, దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. రానున్న నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆమె కోరారు. క్రిస్టమస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సాల్మాన్ రాజ్, జేసుదాస్, సంఘ సభ్యులు నాగేష్, రాజారావు, జాన్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ప్రార్థనలతో పాటు పరస్పర శుభాకాంక్షలతో బేతేస్తా ప్రార్థన మందిరం ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది.

# ఉమ్మడి విశాఖ జిల్లా జెడ్పీ చైర్మన్‌ను కలిసిన హుకుంపేట వైసీపీ నాయకులు

**మండల సమస్యలపై విశాఖపట్నంలో కీలక చర్చలు**

**హుకుంపేట మండల వైసీపీ అధ్యక్షుడు పాంగి అనిల్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** హుకుంపేట మండలానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తిని విశాఖపట్నంలో హుకుంపేట మండల వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి అనిల్ మర్యాదపూర్వకంగా కలిసి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా హుకుంపేట మండలంలో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరత, అభివృద్ధి పనుల అవసరం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విపులంగా వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీరు, రహదారులు, ఇతర వసతుల అంశాలను ప్రస్తావిస్తూ తక్షణ పరిష్కారాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ చర్చలకు జల్లిపల్లి సుభద్ర మేడం సానుకూలంగా స్పందిస్తూ, మండల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై స్పందించిన తీరు పట్ల పాంగి అనిల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హుకుంపేట మండల అభివృద్ధి దిశగా ఈ భేటీ కీలకంగా మారనుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** గజ్వేల్ పట్టణంలో అబు డెంట్ హోలీ లైఫ్ మినిస్ట్రీస్ లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ ప్రశాంత్ పాల్ మాట్లాడుతూ లోకానికి రక్షణనిచ్చిన కరుణామయుడు ఏసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినమే క్రిస్మస్. ఈ శుభదినాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.అని అన్నారు ఈ కార్యక్రమంలో నరేష్.ప్రమోద్. సతీష్.ఒనెసిమ్ రవి.అజయ్ మార్క్ డేవిడ్ వీరేశం శ్రీనివాస్ డానియల్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రాచీన కలలకు కంబాల శ్రీనివాసరావు ప్రోత్సాహం

**కోలాటం గజ్జ పూజ కార్యక్రమానికి**

**1,50,000 రూపాయలు విరాళం**




**సామాన్యుడి అస్త్రం తూర్పుగోదావరి :,** గోకవరం డ్రైవర్స్ కాలానికి చెందిన మహిళలు మన ప్రాచీన కాలం నాటి అద్భుతమైన కల "కోలాటం" నృత్యాలను నేర్చుకుంటున్నారు.బి లి కోలాటం నేర్చుకున్న అనంతరం గజ్జ పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి సహాయం అందించాలని డ్రైవర్ కాలనీకి చెందిన పలువురు మహిళలు లి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారి వద్దకు వచ్చి ఇటీవలే కోరారు. లి తక్షణమే స్పందించిన ఆయన మన ప్రాచీన కలలను ప్రోత్సహించాలని సంకల్పంతో వారికి 1,50,000 రూపాయలు విరాళం ప్రకటించారు. విరాళం చెక్ ను గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద మహిళలకు అందజేశారు..

# మురళీపుట్ రంగెలిసింగి తారు రోడ్డుకు శంకుస్థాపన

**కూటమి ప్రభుత్వంతో ఆగిపోయిన అభివృద్ధికి మళ్లీ ఊపిరి పాంగి పాండురంగ స్వామి**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలం దారేల పంచాయతీ పరిధిలోని మురళీపుట్ నుంచి రంగెలిసింగి వరకు నిర్మించనున్న తారు రోడ్డు పనులకు టిడిపి డివిజన్ నాయకుడు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019లో టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు పనులకు అనుమతులు మంజూరైనా, గత వైసీపీ ప్రభుత్వ కాలంలో పనులు పూర్తిగా నిలిచిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నింటికీ మళ్లీ ఊపిరి పోసిందని తెలిపారు. పంచాయతీ అంతటా తారు రోడ్లే లక్ష్యం మట్టి రోడ్లు, మెటల్ రోడ్లను పూర్తిగా తారు రోడ్లుగా మార్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని పాంగి పాండురంగ స్వామి స్పష్టం చేశారు. దారేల పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో తారు రోడ్లు వేయడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఇప్పటికే పంచాయతీ పరిధిలో 80 శాతం రోడ్డు పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి, సంక్షేమం శూన్యమైందని విమర్శించారు. మాయ మాటలతో ప్రజలను మోసగించిన వైసీపీని ఇక ప్రజలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వంపైనే ఉండాలని ఆకాంక్షించారు. పలువురు నేతల పాల్గొనడం ఈ కార్యక్రమంలో దారేల ఎంపిటిసి పాంగి మల్లికార్జున్, వైస్ సర్పంచ్ మధు, వార్డు సభ్యులు గణపతి, కేశవ, టిడిపి పంచాయతీ అధ్యక్షుడు చవిటియ గోపాల్, టిడిపి నాయకులు అచ్చిబాబు, సహదేవ్, మాణిక్యం, సిద్ధూ, రాము, అలాగే జనసేన నాయకులు నాగేష్, పాండన్న, దామోదరం తదితరులు పాల్గొన్నారు.

## తుంపాడ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహణ

**దేవుని బిడ్డలకు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు**

**పేదలకు చీరలు, పిల్లలకు టిఫిన్ బాక్సుల పంపిణీ**

**2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, కేక్ కట్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** తుంపాడ గ్రామంలో ఉన్న చర్చి ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలు శోభాయమానంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో ఏపీ టూరిజం డైరెక్టర్ మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు పాల్గొని దేవుని బిడ్డలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు చీరలను, పిల్లలకు టిఫిన్ బాక్సులను బహుకరించి సేవాభావాన్ని చాటారు. అనంతరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు. క్రిస్మస్ సందేశంలో ప్రేమ, కరుణ, సోదరభావం వంటి విలువలు సమాజంలో మరింత విస్తరించాలని, పండుగలు ప్రజలను ఏకం చేసే వేదికలుగా నిలవాలని కిల్లు వెంకట రమేష్ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్, గ్రామ పెద్దలు, టిడిపి సీనియర్ నాయకుడు శోభ శ్రీనివాస్, అధిక సంఖ్యలో యువకులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.

# మంచి మార్గంలో నడిచేవారంతా క్రీస్తు బిడ్డలే

**చివుకుచింతలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసిన పాంగి పాండురంగ స్వామి**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలం దారేల పంచాయతీ పరిధిలోని చివుకుచింత గ్రామంలో అంబిడి నీలకంఠం పాస్టర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి డివిజన్ నాయకుడు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సోదరులకు హ్యాపీ క్రిస్మస్, మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకోవడం ఆనందకరమని అన్నారు. ప్రేమ, శాంతి, సమాధానమే క్రీస్తు సందేశం పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ, మంచి మార్గంలో నడిచే ప్రతి ఒక్కరూ క్రీస్తు బిడ్డలేనని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండటంతో పాటు ఇతరులను ప్రేమించడం, శాంతి%-%సమాధానాలతో జీవించడం దేవుని బిడ్డలకే సాధ్యమని పేర్కొన్నారు. పాప విముక్తి కోసం క్రీస్తు భూమిపైకి వచ్చి తన రక్తాన్ని ధారపోసి ప్రజల శాంతి కోసం సిలువ మోశారని గుర్తు చేశారు. యూదా దేశంలో జన్మించి, ప్రజల కోసం సిలువ వేయబడి, మూడవ రోజు తిరిగి లేచిన ప్రజానాయకుడు క్రీస్తు అని ఆయన అన్నారు. క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, త్యాగ భావాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. భక్తిశ్రద్ధలతో జరిగిన వేడుకలు క్రిస్మస్ ప్రార్థనలు, గీతాలాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేడుకల్లో పాల్గొన్నవారు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు బాబూరావు, వైస్ సర్పంచ్ మధు, టిడిపి పంచాయతీ అధ్యక్షుడు చవిటియ గోపాల్, టిడిపి నాయకులు కర్జా అచ్చబాబు, పీసా కమిటీ సభ్యుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరి విజన్ సాండీ పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు స్వేటర్ల పంపిణీ



**సామాన్యుడి అస్త్రం జనగామ** దళిత రత్న, అడ్వకేట్స్ క్లర్క్స్ అసోసియేషన్ జనగాం వైస్ ప్రెసిడెంట్, జనగామ జిల్లా ప్యారా లీగల్ వాలెంటరీ అయిన వల్లూరి నరేష్ కుమారుడు వల్లూరి విజన్ సాండీ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లూట్ల గ్రామ శివారులోని గుడిసెలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్వేటర్లను పంపిణీ చేశారు. పుట్టినరోజులను ఆర్భాటాలకు కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు దళిత రత్న వల్లూరి నరేష్ తెలిపారు. సామాజిక సేవల్లో నిరంతరం చురుకుగా పాల్గొంటున్న వల్లూరి నరేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు.

## చింతలపల్లి గ్రామంలో ఘనంగా నూతన రెస్టారెంట్ సూపర్ మర్కెట్ ప్రారంభోత్సవం

**రెస్టారెంట్ సూపర్ మార్కెట్ ఓనర్ తులసి జెలెంధర్ దంపతులను సన్మానించిన చింతలపల్లి ప్రజలు,యువత**

**భారీ సంఖ్యలో హాజరైన చింతలపల్లి గ్రామ ప్రజలు,యువత**



**సామాన్యుడి అస్త్రం ఆమనగల్లు :** చింతలపల్లి గ్రామంలో నయార పెట్రోల్ బంక్ ఓనర్ తులసి జెలెంధర్ గారి ఆధ్వర్యంలో నయార పెట్రోల్ బంక్ వద్ద నూతనంగా నిర్మించిన రెస్టారెంట్ సూపర్ మార్కెట్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతలపల్లి గ్రామ ప్రజలు, యువత హాజరై తులసి జెలెంధర్ దంపతులను శాలువాతో సన్మానించారు.

